# శిథిలావస్థ నుంచి కొత్త సొబగులు




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 08 అక్టోబరు, 2025 | పేజీలు :08

# ప్రైవేటుకు జోరుగా కొనసాగుతున్న అమ్మకాలు

## సన్నాలకు రూ. 1900 లకే దళారులకు విక్రయం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి చిక్కినట్లే చిక్కి చేజారుతుందని, అకాల వర్షం ఇలా వచ్చి చేతికొచ్చిన పంటను గద్దలా తన్నుకపోతుందని రైతులు, కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండా పోతుందేమో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతివృష్టి, అనావృష్టి, కల్తీ విత్తనాలతో ప్రతియేడు రైతులు నష్టపోతూనే ఉన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, అకాల వర్షాల భయంతో దళారులకు అమ్ముకునే పరిస్థితి నెలకొంది. ఇదే అదనుగా భావించి దళారులు పంటకు తక్కువ ధర పెట్టి కొంటున్నారు. పంటను కోసందుకు గతంలో ఎకరాకు ఒక గంట పట్టేది, దీనికి టైర్ మేషిన్‌తోనే పంట నూర్పిడి చేయించేవారు. వర్షాల కారణంగా పంట పొలాల్లో నీరు చేరి నేలకొరిగిన పంటను చైన్ మిషన్ ద్వారా కోసేందుకు ఏర్పాటు చేసుకుంటే ఎకరానికి రెండు గంటల టైం పడుతుందని, గంటకు రూ. 2700 చొప్పున రెండు గంటలకు రూ. 5400 లు ఖర్చు అవుతున్నాయి.



**అకాల వర్షం...దిగుబడిపై దిగులు...**

వరి పంట కోతలు గత నెల చివరిలోనే ప్రారంభం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం గింజ, కోత దశల్లో ఉంది. భారీ వర్షాలు పడితే పంట నేలకొరగడం, నీటిలో పూర్తిగా మునిగిపోవడంతో దిగుబడులు తగ్గుతాయని కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారు. నేలకొరిగిన పంట వల్ల దిగుబడి కూడా తగ్గుతుందని, ఇప్పటికీ రైతు భరోసాకు ఎంపిక కాని కౌలు రైతులు తాము వర్షాల వల్ల పంట నష్టపోతామని ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిస్తే తమ పెట్టుబడి నీటి పాలవుతుందని కౌలు ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు.

**దళారుల పాలవుతున్న ధాన్యం...**

అకాల వర్షాల హెచ్చరికలు, వాతావరణంలో మార్పులు వెరిసి రైతులు తాము నూర్పిడి చేసిన పంటను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు . ధాన్యాన్ని ఎండబెడితే వర్షార్పణం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దళారులు పచ్చి ధాన్యాన్ని క్వింటాలుకు రూ. 1900 చొప్పున కొనుగోలు చేస్తున్నారని, అదే ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే క్వింటాల్‌కు రూ. 2369 పొందొచ్చని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పేర్కొంటున్నారు.

**వర్షాల భయంతో ప్రైవేట్‌కు అమ్ముకుంటున్నాం..**
**కంటె వెంకటేశ్వర్ రావు, జైతాపూర్**

ఎడపల్లి మండలంలో ముందుగా నేనే ధాన్యం కోతలను ప్రారంభించాను. సన్నాలను ప్రభుత్వానికి అమ్మాలనుకొన్నాను. కానీ వర్షాల హెచ్చరిక కారణంగా ఈయేడు ప్రైవేట్‌కు అమ్ముకుంటున్నాను. ప్రభుత్వం కొనుగోలు కేం ద్రాల్లో అమ్మితే రూ. 2369 వస్తుంది. ప్రైవేట్‌కు అమ్మితే 1 9 00మాత్రమేవస్తుంది.దీనివల్లతాముబోనస్‌తోపాటు మద్దతు ధర కంటే తక్కువగా అమ్మడంతో నష్టపోతున్నామ ని తెలిసి అకాల వర్షాల కారణంగా ప్రైవేట్‌కే అమ్ముతున్నా ము.

# రోడ్లపైనే ధాన్యం కుప్పలు



**ప్రజాపక్షం / చందుర్తి:**ధాన్యం ఆరబోత తిప్పలు ఈసారి కూడా తప్పడం లేదని మండల కేంద్రం లోని రైతులు వాపోతున్నారు.మండల కేంద్రం లో ధాన్యం ఆరబోసుకోవడాని స్థలం కేటాయించాలని గత కొన్ని సంవత్సరాలుగా మొరపెట్టుకున్న ఫలితం శూన్యమవ్వడం తో ఈసారి కూడా ధాన్యం ఆరబోసుకోవడాని రోడ్లనే ఆశ్రయించాల్సి వచ్చిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ధాన్యం రోడ్ల పై ఆరబోయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని , గతం లో పలువురు ప్రమాదాల బారిన పడగా ముగ్గురు మరణించారని రైతులు అన్నారు. రోడ్ల పై ధాన్యం ఆరబోయడం వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు రైతులు కేసుల పాలవుతున్నారని వాపోయారు.రైతులు ఏకతాటిపై లేకపోవడం తోనే ధాన్యం ఆరబోసుకోవడాని స్థలం నేటికి సాధించలేకపోతున్నామని పలువురు రైతులు అభిప్రాయ పడుతున్నారు.వరి కోతలు ప్రారంభమవుతున్న ఈ సమయం లో అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు స్పందించి మండల కేంద్రం లో ధాన్యం ఆరబోసుకోవడాని స్థలం కేటాయించాలని కోరుతున్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

## ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ం లో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే 25వేలకు పైగా విద్యార్థులకు సంబంధించిన 180 కోట్ల బకాయిలు ప్రభు త్వం రెండు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవడం వల్ల పే ద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉందని వెంటనే బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రా మారపు వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యా లు విద్యార్థులను పాఠశాలలకు రావద్దని వారికి లెటర్లు రాసారని దీంతో 25వేలకు పైగా, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పాఠశాలలకు రాకుండా ఇంటికాడ ఉండే పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకు ండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని, అందాల పోటీలకు పక్క రాష్ట్రాల్లో ప్రకటనలకు ఉన్న నిధులు పేద విద్యార్థుల చదువులకు లేవా అని? రాష్ట్రంలో 238 బెస్ట్ అవైలెబుల్ స్కూల్స్ ఉన్నాయని, వాటిలో సుమారు 7వేల మంది ఎస్టీ, 23వేల మంది ఎస్సీ విద్యార్థులు చదువుకుంటున్నారని, డే స్కాలర్స్ స్టూడెంట్స్‌కి ఏటా రూ.లు 28వేలు, రెసిడెన్షియల్ విద్యార్థులకు రూ.లు 42వేల చొప్పున ఆయా స్కూల్స్ కి ప్రభుత్వం ఫీజులు చెల్లించాలని అయితే 2023, 24 నుండి ఇప్పటివరకు ఈ స్కీం కింద చెల్లించాల్సిన స్టూడెంట్స్ ఫీజులు ప్రభుత్వం చెల్లించలేదని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ.లు 180 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్య కమిటీ చెబుతుంది. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు మొత్తం విడుదల చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

## మెడికల్ షాపు ఓనర్ నుంచి రూ.20వేలు డిమాండ్

**ప్రజాపక్షం/కరీంనగర్:**లంచం తీసుకుంటూ డ్రగ్ కంట్రోల్ ఏడీ,డ్రగ్ ఇన్ స్పెక్టర్ తో పాటు ప్రైవేట్ వ్యక్తి మంగళవారం కరీంనగర్ లో ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. కరీంనగర్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ లో పని చేస్తున్న డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ మర్యాల శ్రీనివాస్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ్ తోపాటు ప్రైవేట్ వ్యక్తి పుల్లూరి రామును మంగళవారంఎసిబి అధికారులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్‌లోని విజేత హస్పిటల్ మెడికల్ షాపు తనిఖీల సందర్భంగా పలు లోపాలను గుర్తించారు.



అనంతరం మెడికల్ షాపుల నుంచి తమకు డబ్బులు వసూలు చేసి ఇచ్చే పుల్లూరి రామును రంగంలోకి దింపి రూ.20వేలు డిమాండ్ చేశారు. దీంతో విజేత హస్పిటల్ లోని మెడికల్ షాపు నిర్వహకులు ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఈ క్రమంలోనే మంగళవారం రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఈ ముగ్గురిని ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని, అరెస్టు చేసిఎసిబి కోర్టులో హాజరు పరిచారు.

# డిజిపిని కలిసిన ఎస్పీ అశోక్‌కుమార్



ప్రజాపక్షం/జగిత్యాల: రాష్ట్ర నూతన డీజీపిగా నియమితులైన శివధర్‌రెడ్డిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాఠశాలకు ప్రింటర్



ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారం ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులు రావులపల్లి వెంకటరమణ,చంద్రశేఖర్, కవిత,రాధిక లు పాఠశాల అవసరాల కోసం మంగళవారం రూ.15 వేల విలువగల లేజర్ ప్రింటర్‌ను బహూకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల జనార్దన్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రాజన్న, రేణుక, రజిత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# 9,10న క్రీడా పోటీలు

ప్రజాపక్షం/ఇల్లందకుంట:మేరా యువ భారత్ కరీంనగర్ శివరుద్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి యువజన సంఘం అధ్యక్షుడు గుత్తికొండ పవన్ అధ్యక్షతన ఈ నెల 9,10 తేదీల్లో శ్రీరాములపల్లి గ్రామంలోని క్రీడామైదానంలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు (టోర్నమెంట్) నిర్వహిస్తున్నట్లు పవన్ తెలిపారు. టోర్నమెంటులో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్‌పుట్, చెస్ పోటీలుంటాయని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని, ఉదయం 9 వరకు ఆర్గనైజర్స్ గుత్తికొండ పవన్ సెల్ 95 73132114 సంప్రదించాలని సూచించారు.

# బాధితులకు మంత్రి శ్రీధర్‌బాబు భరోసా

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం ఆర్‌ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం మంథని మండలంలోని ధర్మారం(గద్దలపల్లి) గ్రామానికి చెందిన తొంబురపు సుష్మ కి రూ 2,50,000 చెక్కును మంజూరు చేసి ఇప్పించారు.మంగళవారం మంథని నియోజకవర్గంలోని మంథని మండలంలోని ధర్మారం(గద్దలపల్లి) గ్రామానికి చెందిన తొంబురావు సుష్మ కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన (2,50,000 ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్‌ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2లక్షల50 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్‌బాబుకి వారి కుటుంబ సభ్యులు తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

# మొక్కజొన్న అమ్ముకునేందుకు రైతుల కష్టాలు ఎన్నెన్నో..

ప్రజాపక్షం /మల్లాపూర్ : చేతికొచ్చిన మొక్కజొన్న పంటను అమ్ముకోవాలంటే రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారని అన్నదాతలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ , మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు మొక్కజొన్న రైతులను అయోమయానికి గురిచేస్తున్నాయని, ప్రభుత్వం కనీసం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దిదిక్కుతోచని స్థితిలో ఉన్నా కూడా పట్టించుకోవడం



లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేనియెడల రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం సంపాదన,ఎలక్షన్ల వైపే దృష్టిసారించిందని రైతులను పట్టించుకోవాలని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని యెడల ఈనెల 10వ తారీఖున రైతులతో కలిసి ప్రభుత్వంపై ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు వేంపేట నర్సారెడ్డి,అంజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నరసయ్య, వైస్ చైర్మన్ శరత్,నాయకులు డీలర్ మల్లయ్య ,రామ్ రెడ్డి ,గంగారాజం, బిక్షపతి,సతీష్, రవీందర్ ,లక్ష్మణ్, శేఖర్, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎంపి వంశీకృష్ణకు అరుదైన అవకాశం



ప్రజాపక్షం/పెద్దపల్లి : పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు అరుదైన అవకాశం లభించింది. మంగళవారం రోజున సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి బయలుదేరారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమావేశంలో భారతదేశం తరఫున పాల్గొంటూ, దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై చర్చించనున్నారు.ఈసారి జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ఎంపిక కావడం గర్వకారణం. అలాగే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ అవకాశం లభించిన ఇద్దరిలో గడ్డం వంశీకృష్ణ, కుమారి షెల్జా మాత్రమే ఉండటం విశేషం.ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో వంశీకృష్ణ పరస్పర చర్చలు జరపనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సమానత్వం, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై భారత దృక్కోణాన్ని ఆయన ప్రస్తావించనున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో బుద్ధి చెబుదాం

ప్రజాపక్షం/ముత్తారం : "కాంగ్రెస్ బాకీ కార్డు" తో కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేద్దామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి అన్నారు.మంగళవారం ముత్తారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయ చేస్తోందని,ఈ మాయ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలను, 420 హామీలనుఅమలు చేయడంలో విఫలమైందని పేర్కొంటూ.. ఇటీవల భారత రాష్ట్ర సమితి విడుదల చేసిన బాకీ కార్డును మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారంలోకి తీసుకెళ్లాలని అన్నారు. ఇంటింటికీ బాకీ కార్డు నినాదంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో దీన్ని ప్రధాన అస్త్రంగా వాడుకోవాలని కార్యకర్తలకు సూచించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇటీవల యూరియా కొరతతో రైతులు ఎదుర్కొన్న ఇక్కట్లను స్థానిక సంస్థ ఎన్నికల సందర్భంగా అన్నదాతలకు మరోసారి గుర్తు చేయాలని, మహిళలకు రూ.2,500, పింఛను రూ.4,000, నిరుద్యోగ భృతి, గ్రామాల్లో అపరిశుభ్రత తదితర అంశాలను ఎత్తిచూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీలు అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షుడు తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి.. రాజ్యాంగంపై దాడే..

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్

ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ: సిజెఐపై దాడిని ఖండించడానికి మాటలు సరిపోవని కెవిపిఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ అన్నారు. ఆయనపైనే దాడి కాదని, రాజ్యాంగంపై జరిగిన దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవాయికి సంఘీభావంగా దేశమంతా నిలవాలని కోరారు. ఈ మేరకు కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో కళ్లకు నల్ల గుడ్డలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం దాడి బుద్ధిహీనుల చర్య అని సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. స్వతంత్ర న్యాయవ్యవస్థపై బహిరంగ దాడి జరిగిందని అన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, దేశంలో న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత, న్యాయ సమీక్ష శక్తి, లౌకికవాద భావనపై కొన్ని వర్గాల నుంచి వ్యవస్థీకృతమైన దుర్మార్గపు దుర్భాషల ప్రచారంలో భాగంగా దీనిని చూడాలన్నారు. ఇది దేశ మనస్సాక్షిని దిగ్భ్రాంతికి గురిచేస్తుందన్నారు. దేశంలో నాథూరామ్ మనను పథకాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది న్యాయ వ్యవస్థపైనే కాకుండా రాజ్యాంగంపై జరిగిన




దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడు తన వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా ఖండిస్తూ నిరసనలు తెలపాలని కోరారు. దేశంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సనాతన ధర్మం పేరుతో మనుధర్మం పేరుతో దాడులు, హత్యలు, దౌర్జన్యాలు అన్ని వర్గాల ప్రజలపై మేధావులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలో భాగమే సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కంపెల్లి అరవింద్, వినయ్ సాగర్, నగర కార్యదర్శి గాజుల కనకరాజు, నాయకులు కాదాసి కుమార్, బొమ్మల సాగర్, అజయ్ కుమార్ తదితరులున్నారు.

# ముదిరాజ్ నాయకత్వం ఆదేశిస్తే జడ్పీటిసిగా పోటీ చేస్తా

## కాంగ్రెస్ జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ బండి మల్లేష్



ప్రజాపక్షం/ఇల్లందకుంట:ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే ఇల్లందకుంట జడ్పిటిసిగా పోటీ చేస్తానని కాంగ్రెస్ జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పక్షాన పోరాటం చేస్తున్నానని, గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎంత ఇబ్బందులకు గురిచేసినా పార్టీ కండువా మార్చకుండా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని మండలంలో బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేశానని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్‌లను ఏకం చేసి అన్ని మండల కమిటీలు, గ్రామకమిటీలను వేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీలను గడిచిన రెండు సంవత్సరాల కాలంలో బలోపేతం చేశానని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయాలని అవకాశం కల్పిస్తే పోటీ చేసి అధిక మెజార్టీతో గెలిచి రాష్ట్ర కమిటీకి బహుమతిగా అందిస్తానని పేర్కొన్నారు.

# మహేష్‌గౌడ్‌కు సన్మానం



ప్రజాపక్షం/ముత్తారం/మంథని: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ టిజిపిఎస్సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో 143 ర్యాంక్ సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా మంగళవారం మంథని సిఐ రాజు సన్మానించారు. ప్రస్తుతం సూపరింటెండింగ్ ఇంజనీర్ పెద్దపల్లి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా గ్రూప్ 3 ఫలితాల్లో 21 ర్యాంకు సాధించాడు..ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా అని తెలిపారు. ప్రిపరేషన్ సమయంలో మార్గదర్శి గా ఉన్న మహావాది సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు



ప్రజాపక్షం/ముత్తారం/మంథని : ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ముత్తారం మండల ఎస్సై ఎస్ రవికుమార్ అవగాహన కార్యక్రమం కల్పించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని ప్రజానీకంతో మమేకమై అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి ఎలాంటి గొడవలు సమస్యలు తలెత్తకుండా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలకు దూరంగా ఉండాలని,అందరూ సోదర భావంతో మెలగాలని,ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని గ్రామ ప్రజానీకం సహకరించాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విపిఓ శ్రావణ్ రెడ్డి,పోలీసు సిబ్బంది రాజు తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దళితుల పట్ల చిన్నచూపు తగదు..బేషరతుగా క్షమాపణలు చెప్పాలి



**ప్రజాపక్షం/జగిత్యాలః** రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి దళిత నాయకుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తగవని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు. మంగళవారం సుభాష్ ఇతర నాయకుల సంయుక్త ప్రకటనలో కోరారు. హైదరాబాద్‌లోని ఒక కార్యక్రమానికి మంత్రులు ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిలు ముందుగా చేరుకుని సహచర మంత్రి ధర్మపురి నియోజకవర్గం ప్రజా నాయకులు లక్ష్మన్‌కుమార్ ఇంకా రాలేదని ఆయన పట్ల మంత్రి ప్రభాకర్ ఏవైతే వ్యాఖ్యాలు చేశారో వాటిని వెనక్కి తీసుకోవాలని కోరారు. పక్కనే ఉన్న మంత్రి వివేక్ మంత్రి ప్రభాకర్ మాటలను అడ్డుకోకపోవడం బాధాకరమన్నారు. మంత్రి లక్ష్మన్‌కుమార్ అందరిని కలుపుకుపోతు ధర్మపురి నియోజకవర్గ అభివృద్దితో పాటు సంక్షేమానికి పాటుపడుతూనే, ముఖ్యమంత్రి తనకు కేటాయించిన శాఖల పట్ల అధికారులతో సమీక్షిస్తు నిరంతరం పనిచేస్తున్నారని సుభాష్ పేర్కోన్నారు. మంత్రివర్గ సభ్యులందరు కలిసికట్టుగా ఉండి ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతూ, ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ తదితరులు ఉన్నారు

### క్షమాపణలు చెప్పాలి



**ప్రజాపక్షం/ధర్మపురి :** రెండురోజుల క్రితం జూబ్లీహిల్స్ హైదరాబాద్‌లో జరిగిన మైనారిటీ స్కీం లాంచింగ్ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహచర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,ఎంత ఎదిగినా ఒదిగివుండే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్ల అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ ఉపయోగించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ధర్మపురి మండల నాయకులు డిమాండ్ చేశారు.పీసీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనబట్ల దినేష్,ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్,ధర్మపురి దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్ తదితరులు మంగళవారం పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ కార్యక్రమానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మరో మంత్రి గడ్డం వివేక్ సమక్షంలో పాత్రికేయుల ముందు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ను పలకడానికి వీలులేని భాషను వాడి అవమానించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ధర్మపురి అసెంబ్లీ స్థానానికి పలుమార్లు పోటీచేసి ఒడినప్పటికీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజాలమధ్య వుండి సమస్యలపై పోరాడారని అదేసమయంలో పార్టీని అన్ని రకాలుగా ముందుకు నడిపించి మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిచారని ఆయన సేవల్ని,సమర్థతను గుర్తించి అధిష్టానం అడ్లూరికి కేబినెట్ లో స్థానం కల్పించిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. కేవలం దళిత వర్గ నాయకుడిగా మంచి గుర్తింపు, సౌమ్యులుగా పేరున్న అడ్లూరిపై అహంకార పూరితంగా పొన్నం నోరుజారాడని ఇది ముమ్మాటికీ ఆక్షేపనీయమని తెలిపారు. ఎన్నోఏళ్లుగా అడ్లూరి వెంట నడుస్తున్న తాము ఏరోజూ అడ్లూరి దురుసుగా ప్రవర్తించడం చూడలేదని చెప్పారు.రాజకీయ ప్రత్యర్థులను సైతం ఎంతో గౌరవించే అడ్లూరిని చూసి పొన్నం ప్రభాకర్ ఎంతో నేర్చుకోవాలని అన్నారు.అలాగే ఆ సమయంలో అక్కడే ఉన్న కార్మికశాఖ మంత్రి,దళితజాతి కి చెందిన గడ్డం వివేక్ కూడా పొన్నం వాఖ్యల్ని ఖండించక పోవడం గర్హనీయమని ఆవేదన వ్యక్తంచేశారు.24 గంటలు గడిచినా తన వాఖ్యల్ని ఉపసంహరించుకోని పొన్నం తీరుపట్ల ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త,అడ్లూరి అభిమానులు ఆవేదన చెందుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా వెంటనే పొన్నం క్షమాపణ చెప్పనట్లైతే ఆయన కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగ నర్సింహులు, కస్తూరి శ్రీనివాస్, సీపతి సత్యం, రఫియోద్దీన్, సింహరాజు ప్రసాద్, జైస్ కిరణ్ సుముఖ్, స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయి కిరణ్, బడుగు పోచయ్య, గరిగే రమేష్, లక్ష్మణ్, నరేందర్,రాజేశ్ పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని పట్టణంలోని శ్రీ జానకిరామ కళ్యాణ మండపంలో కొట్టే లింగయ్య మనవరాలు ధనలక్ష్మి వరపూజ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎగోళం శంకర్ గౌడ్, నాయకులు పుప్పాల తిరుపతి, పిల్లి సత్యనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లోడింగ్ డబ్బులు ఇవ్వలేదని నిరాహారదీక్ష

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి ఇసుక క్వారీలో ఇసుక లోడింగ్ డబ్బులు 17 లక్షలు ఇవ్వకుండా సదరు క్వారీ యజమాని వేధిస్తున్నారని సాండ్ డంపింగ్ కాంట్రాక్ట్ గొట్టిపాటి ప్రేమ్ కుమార్ జిల్లలపల్లి క్వారీ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఫోన్ చేసిన సదరు కాంట్రాక్టర్ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ముత్తారం ఎస్ ఐ రవి కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని క్వారీ యజమానితో మాట్లాడి ప్రేమ్ కుమార్ నచ్చజేప్పి అక్కడి నుండి పంపించారు.

## ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** మంథని పట్టణం రాజగృహాలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమురం భీం చిత్ర పటానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మయ్య యూత్ అధ్యక్షులు కొండా రవీందర్,రాజు గౌడ్, గోబూరి వంశీ, మాజీ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్,ఎరుకలరవి.జంజర్లశేఖర్,వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కాయిత సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్,వేల్పుల గట్టయ్య,మంతెన లక్ష్మణ్ పుప్పాల తిరుపతి, జావీద్, ఇర్ఫన్,అసిఫ్ ఖాన్,బండారి శ్రీకాంత్,పోలుకనకరాజు,చిలుక సరయ్య, మబ్బు నాగరాజు, మబోనాల నరేందర్ ఉన్నారు.

## న్యాయవ్యవస్థ గౌరవం, పరిపాలన ప్రతిష్ఠ కాపాడాలి

### ఐఏఎల్ రాష్ట్ర సమితి సభ్యుడు బోనగిరి మహేందర్

**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీః** సుప్రీం కోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై ఓ న్యాయవాది దాడికి యత్నించడం అత్యంత దారుణమని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ రాష్ట్ర సమితి సభ్యుడు బోనగరి మహేందర్ ఖండించారు. చట్ట వ్యవస్థ పట్ల అవమానకరమైనదని, ప్రజావ్యాస్వామ్య విలువలకు విరుద్ధమైనదని పేర్కొన్నారు. భారతదేశ న్యాయవ్యవస్థ అనేది దేశ ప్రజాస్వామ్యానికి ఆధారమని తెలిపారు. గౌరవ న్యాయమూర్తులపై దాడి ప్రయత్నం కేవలం వ్యక్తిగత దాడి కాదని, అది సంపూర్ణ న్యాయవ్యవస్థపైనే దాడి అని పేర్కొన్నారు. ఇలాంటి ప్రవర్తనకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ గౌరవం, పరిపాలన ప్రతిష్టను కాపాడాలని కోరారు. సిజెఐ గవాయి ప్రదర్శించిన స్థైర్యం, సమతుల్యత, న్యాయమూర్తి ధర్మానికి నిజమైన ప్రతీక అని తెలిపారు. ఆయన చెప్పిన ఇలాంటివి నన్ను ప్రభావితం చేయవు అన్న మాటలు ప్రతి న్యాయవాదికి స్ఫూర్తినిచ్చేవి అని పేర్కొన్నారు. న్యాయంపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి అని అర్ధమన్నారు. ఇలా ంటి సంఘటనలను న్యాయవాద సమాజం తీవ్రం గా ఖండిస్తూ న్యాయవ్యవస్థకు పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. దాడికి పాల్పడిన న్యాయవాదిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి సదరు న్యాయవాది పట్టాను రద్దు పరచాలని ఐఏఎల్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని మహేందర్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ప్రజాపక్షం/రామగిరి :** కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రవేశ పెడుతున్న పథకాలను గ్రామ గ్రామాన తీసుకువెళ్లాలని ,బిజెపి పార్టీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తే చర్యలు తప్పవని బిజెపి జిల్లా నాయకులు పల్లె సదానందం , మచ్చగిరి రాము అన్నారు. మంగళవారం రామగిరి మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థ ఎన్నికల సన్నాహాక సమావేశాం నిర్వహించగా ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం మరియు ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము సీనియర్ నాయకులు మట్ట శంకర్ పాల్గొని మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సూచన మేరకే పని చేయాలని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు మరియు జడ్పిటిసి స్థానానికి కార్యకర్తల నుండి అభ్యర్థనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకి కొన్ని సూచనలు చేస్తూ రానున్నది బిజెపి ప్రభుత్వమేనని గ్రామ గ్రామాన బిజెపి చాప కింది నీరులాగా చేరిందని ప్రజలు బీజేపీ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని వారు ఆశభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లె రోజు దగ్గర్లో ఉందని అన్నారు. కార్యకర్తలందరూ బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే అని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన పథకాలు ఉచిత రేషన్ బియ్యం గ్రామపంచాయతీల అభివృద్ధి జీఎస్టీ రేట్లు తగ్గింపు, దేశ భద్రత లాంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని. మండల సీనియర్ నాయకులు పొన్నం సదానందం,పిండి సదానందం మండల ప్రధాన కార్యదర్శులు తొట్ల రాజు, మద్దూరి సాగర్,ఉపాధ్యక్షులు నాంసాని మహేష్,పిడుగు రాజు, కార్యదర్శులు కొత్త కమలాకర్,బత్తిని శివకుమార్, పట్టణ అధ్యక్షుడు శివ, మహిళా మోర్చా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి , ఓబీసీ అధ్యక్షుడు మైదం సందీప్, ఎస్సీ మోర్చా అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ ః** దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్నసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని పెద్దపల్లి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిళ్ల రాజనర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజని, భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుందని అన్నారు. దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ, ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదన్నారు. దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మ గౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలని ఆకాంక్షించారు. దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మోహన్ పటేల్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ ః** మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తెలిపారు. హైదరాబాద్ లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయం మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈమేరకు మోహన్ పటేల్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మోహన్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మంత్రి పొన్నంను బర్తరఫ్ చేయాలి

**ప్రజాపక్షం/రామడుగుః** మంత్రి పొన్నం ప్రభాకర్ తన సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమాన్‌ను మనస్థాపానికి గురయ్యేలా దున్నపోతు అని సంబోధించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి బర్తరఫ్ చేయాలని బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్ డిమాండ్ చేశారు. పొన్నం మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకుని అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో దళిత సంఘాల మద్దతుతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఆటోడ్రైవర్లు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు : కెటిఆర్

**ప్రజాపక్షం/వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట:** వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాంపెల్లి సతీష్ ఇటీవల గడ్డిమందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. కాగా ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సతీష్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం పరామర్శించారు. ఆటో నడవక, కుటుంబ పోషణ భారమై మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలుపగా, వారికి అండగా ఉంటానని కేటీఆర్ భరోసానిచ్చారు. ఆసుపత్రి కర్చులు తానే భరిస్తానని, తక్షణ అవసరాల కోసం కొంత నగదు అందజేశారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.



ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు భీమా సౌకర్యం, ఏడాదికి 12000 రూపాయల ఆర్థిక సహాయం వంటి హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. వేంటనే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్లు ఎవరు కూడా ఆత్మ స్థైర్యాన్ని కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని, జీవితం చాలా విలువైందని, కష్టంలె ఉన్న ఆటో డ్రైవర్లను వెంట మా పార్టీ ఉంటుందని కేటీఆర్ భరోసా నిచ్చారు. ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ దుర్మార్గంగా ప్రవర్తిస్తుందని, ఇప్పటి వరకు ఆర్థిక ఇబ్బందులతో చనిపోయిన 93 మంది ఆటో డ్రైవర్లను తక్షణమే ఆదుకోవాలని, ప్రతి కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రెసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ దిగి వచ్చేదాక తమ హక్కుల కోసం పోరాడుదామని అవసరం అయితే జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు 2 లక్షల 30వేల కోట్లు అప్పులు చేశారని, ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వలన కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకుంటుందని, ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండి పోరాడలని పిలుపునిచ్చారు. కొండూరి రవీందర్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, గుండారపు కృష్ణారెడ్డి, వరుస కృష్ణ, పాశం దేవ రెడ్డి. కొండ ఆంజనేయులు, రమేశ్‌గౌడ్, పెంజర్ల దేవయ్య, వీర్నపల్లి మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా రామగిరి, కమాన్ పూర్ మండలంలో పలు బాధిత కుటుంబాలను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన చిందం శారద ఇటీవల జ్వరంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతురాలు శారద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు.అలాగే సల్పల కనకమ్మ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే కమాన్పూర్ మండలంలో నిపెంచికల్ పేట్ లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బైరి అంజయ్య గౌడ్, వంగల రాజేందర్ లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇరుగురాల చిన్న వెంకటి, అనవేన నర్సయ్య కుమార్తె ఇటివల మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరబోయిన కుమార్ యాదవ్, దామర శ్రీనివాస్, సల్పాల సదానందం, తొట్ల శ్రీనివాస్ , అమ్ముల కృష్ణ , ఉడుత సంపత్, బీఆర్ ఎస్ మండల కన్వీనర్ తాటి కొండ శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎద్దు రాజయ్య, నాయకులు కొండ వెంకటేష్, బొమ్మ గాని అనిల్ గౌడ్, గుర్రం లక్ష్మి మల్లు, మేకల సంపత్ యాదవ్, పొన్నం రాజేశ్వరి, భూపెల్లి జ్యోతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డికి అభినందన

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండిలోని శ్రీకృష్ణ వేణి హైస్కూల్ చైర్మన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సాంబరాజు, ఇంచార్జి మేడి శాంభయ్య, సతీష్, శ్రావణ్, సంధ్య, హసీనా, శిరీష తదితరులున్నారు.



## మానవతను చాటిన ఉపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బొడిగె కృష్ణ అనే తాపీ మేస్త్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో లేవలేని పరిస్థితి ఏర్పడింది. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన బొడిగె కృష్ణ జీవనోపాధిని కోల్పోవడంతో ఆయన కుటుంబం బజారున పడింది. ఆర్థికంగా చితికి పోయిన వారి కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కొట్టు మిట్టాడుతోంది. తినడానికి తిండి లేక, చికిత్స నిమిత్తం డబ్బులు లేక కృష్ణ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. కృష్ణ కుటుంబం దీన స్థితిని గమనించిన ఉషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య వెంటనే స్పందించారు. రెండు వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులు బియ్యం, నూనె, పప్పు దినుసులు, ఇతర సామాగ్రిని మంగళవారం కృష్ణ కుటుంబానికి అందజేసి, తన మానవతను చాటుకున్నారు. ఈర్ల సమ్మయ్య తన దాతృత్వాన్ని చాటుతూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నాడు. తానున్నానంటూ నిరుపేదలకు సాయం చేస్తు



న్నారు. గతంలో ఈర్ల సమ్మయ్య తన సతీమణి ఈర్ల సునీతతో కలిసి గిరిజన చెంచు తెగల కుటుంబాలకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పండ్లు ఇతర పోషక పదార్థాలను అందించారు.చదువు మధ్యలో మానేసిన విద్యార్థుల్ని చైతన్య పరిచి వారి చదువు కొనగేలా చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సామాజిక సేవ చేయడంలో అంతులేని ఆత్మ సంతృప్తి మిగులుతుందన్నారు. కార్యక్రమంలో ఈర్ల సమ్మయ్య, ప్రముఖ పాత్రికేయుడు బెజ్జాల ప్రభాకర్, బోయిని సదయ్య, బొడిగె కృష్ణ వారి కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఎంఐఎం సత్తా చాటాలి : యాసర్‌ఆర్ఫాత్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీలను కలుపుకొని పోటీ చేయబోతుందని ఎంఐఎం పార్టీ ఆదరించి ఎక్కువ సంఖ్యలో ఎంఐఎం అభ్యర్థులను గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసర్ అర్ఫాత్ అన్నారు.ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లిలో పట్టణంలో మహమ్మద్ బేగ్ నివాసంలో పెద్దపల్లి జిల్లా స్థాయి పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. యాసర్ అర్ఫాత్, జిహెచ్ఎంసి రియాసత్ నగర్ కార్పొరేటర్ మీర్జా సలీం బేగ్ లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దళిత, బిసి, ముస్లిం వార్డులు అభివృద్ధి జరగాలంటే, దళిత, ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎంఐఎం పార్టీ అభ్యర్థులను అత్యధికంగా పంచాయితీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిల్ కు గెలిపించి పంపిస్తేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. పెద్దపల్లిలో దళిత బిసి ముస్లిం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వీటి పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీనీ ఆదరించి గెలిపిస్తే, చొరవ తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా మొగల్పురా ప్రాంతంలో ఎంఐఎం పార్టీ పట్టణ శాఖ కార్యాలయాన్ని కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహన్, ఎంఐఎం పెద్దపల్లి ఎంఐఎం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కులకు, అవకాశాలకు ఆమడదూరంలో.. పోలంపల్లి

### తిమ్మాపూర్ సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీ వ్యవస్థ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఒక్కసారి సైతం ఎస్సీ రిజర్వేషన్ కాలేదని తిమ్మాపూర్ సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన దళితుల హక్కులకు, అవకాశాలకు, రాజ్యాధికారానికి పోలంపెల్లి దళితులు ఆమడ దూరంలో బ్రతకాల్సి వస్తోందని వాపోయారు. దీనికి ప్రధాన కారణం రిజర్వేషన్ ప్రక్రియ జరిగినప్పుడుల్లా అధికారులు పూర్తిస్థాయిలో పోలంపల్లిపై దృష్టి సారించకపోవడమేనన్నారు. గడిచిన ప్రభుత్వాలలో గ్రామంలో ఉన్న లీడర్లు వారికి అనుకూలంగా పైస్థాయి క్యాడర్‌కు చెప్పుకుంటూ తప్పుదోవ పట్టించి రిజర్వేషన్ ఫలాలను ఎస్సీలకుఅందకుండాచేస్తున్నారని ఆరోపించారు. తాజా రిజర్వేషన్లలోనూ తిమ్మాపూర్‌మండలంలోఇంతకుముం దు ఎస్సీ రిజర్వ్ అయిన గ్రామాలు తిరిగిజరిగాయన్నారు.ఒకే గ్రామంలో ఎంపిటిసి, సర్పంచ్ సైతం ఎస్సీ రిజర్వ్అయ్యాయనితెలిపారు. కానీ పోలంపల్లికి మాత్రం ఎ స్సీ రిజర్వేషన్‌కు నోచుకోకపోవడంపలుఅనుమానాలకు తావిస్తోందన్నారు. రాష్ట్రంలో పక్క జిల్లాల్లో ఒక్క కుటుంబం ఉన్న చోట సర్పంచ్, ఎంపిటిసికి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఏర్పడ్డాయని తెలిపారు. పోలంపల్లిలో ఎస్సీ మాల మాదిగ కుటుంబాలు ఉన్నాయన్నారు. 2011జనాభా లెక్కల ప్రకారం పోలంపల్లి మొత్తం గ్రామ ఓటరు జనాభా 2529మందిఉన్నారని, అందులో ఎస్సీ జనాభా 290 మంది ఉన్నారని పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో దళిత ఎమ్మెల్యే ఉన్నారని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకునిపోలంపల్లిదళితులకు న్యాయం చేయాలని కోరారు.

## బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత



**ప్రజాపక్షం / కరీంనగర్ :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానకొండూరు మండలం చెంజర్ల కు చెందిన పిల్లలు లేని దంపతులు వారి రక్తసంబంధికుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఈ దత్తత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత మాత్రమే తీసుకోవాలని అన్నారు. బంధువులు, రక్తసంబధికుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కరీంనగర్‌లో సంప్రదించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, శిశు గృహ మేనేజర్ తేజస్విని, ఎల్‌సిపివో రాజు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయూస్,వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం స్థానిక సిఐటియుకార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు తెలంగాణా రాష్ట్ర 5వ మహాసభలు మహబూబాద్ జిల్లా ల మండల కేంద్రంలో 2025 అక్టోబర్ 24,25 జరుగుతాయని, గ్రామ పంచాయితీ సమస్యలు అధిగమించడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందనీ ,ఈ మహాసభల జయప్రదానికి రాబోయే మూడు సంవత్సరాల కార్మికవర్గ పోరాటాలకు మద్దతుగా ఆర్థిక, హార్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ సిబ్బంది వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ పని విధానం వలన ప్రమాదాలు జరిగి మరణిస్తున్న కార్మికులకు రూ.20 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని, జీఓ నెం. 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని అన్నారు. సెప్టెంబర్ 21 లోగా గత 3 నెలల బకాయి వేతనాలకు బడ్జెట్ విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా,జిల్లా కమిటీ సభ్యులు రామచందర్,తిట్ల శ్రీనివాస్, వేల్పుల భాస్కర్, రెడ్డిమల్ల నాగేశ్వర్, పైడిపల్లి నాగయ్య,జంగం నరేష్, నాయకులు అశోక్,మామిడిపల్లి తిరుపతి,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరసనకు అనుమతి ఇవ్వండి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** సహచర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను దుర్భాషలాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ సిఐకి వినతి పత్రం సమర్పించారు. నాయకులు దిలీప్, మంద రాజేష్, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, కోలుగూరి నరేష్, ఎల్కపల్లి నాని, బండారి ప్రశాంత్, జక్కె ప్రేమ్, ఎర్ర సతీష్ తదితరులున్నారు.

# కొమరం భీం జయంతి,వర్ధంతికి సెలవు ప్రకటించాలి

ప్రభుత్వానికి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంక గారి భూమయ్య అల్టిమేటం..




**ప్రజాపక్షం/నిర్మల్ :**ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు కొమరం భీమ్ జయంతి,వర్ధంతి రోజులను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరిగా సెలవు దినాలుగా ప్రకటించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా,తుడుం దెబ్బ జిల్లా కమిటీ నాయకులు నిర్మల్ పట్టణంలోని కొమురం భీం విగ్రహానికి,డిటిడిఓ కార్యాలయంలోని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వెంకగారి భూమయ్య,కొమరం భీమ్ పోరాటం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా సాగిందని గుర్తు చేశారు.ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన,స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని,ఆయన చూపిన ధైర్యం,త్యాగం నేటి తరానికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని కొనియాడారు.కొమరం భీమ్ ఆశయాలను విస్మరించి,ప్రభుత్వం ఈ మహనీయుడి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా కలెక్టరేట్లలో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.అంతేకాక,ఆదివాసీ జిల్లాల్లో వేడుకల నిర్వహణ కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినంగా మిగిలిపోకూడదని,గిరిజనుల హక్కుల పరిరక్షణకు పాలకులు పునరంకితం కావాల్సిన రోజుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే,నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.కొమరం భీమ్ ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం త్వరలోనే ఒక పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వెంకగారి భూమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ అధ్యక్షులు సాకి లక్ష్మణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు తోడసం గోవర్ధన్,ఆదివాసి నాయకులు మంద మల్లేష్,సూరపు సాయన్న,బోసాని రాజేశ్వర్,రాజుల నారాయణ,అజ్జుల్ సాయినాథ్, అంతం రాజు,తొడుసం శంభు చెంచు రామకృష్ణ ,సూరపు భోజన్న,సాకి నరసయ్య,జుగునాక సౌజన్య,ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి..



**ప్రజాపక్షం/ముధోల్ :**మండలంలోని ముధోల్ లో గల గాంధీ చౌక్ వద్ద గ్రామస్తులు రామాయణాన్ని రాసిన గొప్ప మహర్షి అయిన వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆయన జయంతి పురస్కరించుకుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ అనిల్ సమక్షంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యానికి మార్గమైన రామాయణాన్ని రాసిన గొప్ప వ్యక్తి వాల్మీకి అని కొనియాడారు.సమాజ నిర్మాణంలో అలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరికి మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు.ఆయన రాసిన రామాయణం రామ దేవుని మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వరగంటి జీవన్,తాటివార్ రమేష్,ముధోల్ గ్రామ మాజీ సర్పంచ్ అనిల్,విడిసి అధ్యక్షుడు విఠల్,మాజీ అధ్యక్షుడునారాయణ,బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న,మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి శిబిరానికి విశేష స్పందన

39 మందికి పరీక్షలు, 23 మందికి శస్త్రచికిత్స అవసరం

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :**పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి మొత్తం 39 మంది హాజరయ్యారు. వీరిలో 23 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు పరీక్షల అనంతరం గుర్తించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు అధైర్యపడొద్దని సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత కంటి శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహించబడుతుందని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్ రతన్ గెన్, లయన్ అరుణ్ లోయ, ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్‌చార్జి గోపి తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు నిర్ణయంపై స్థానిక అభ్యర్థుల్లో ఉత్కంఠ..

**ప్రజాపక్షం/ముధోల్ :**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థలకు ముందుకెళ్లాలని ఎన్నికల ప్రక్రియ జరిపేందుకు తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం పట్ల రాష్ట్ర హై కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందోనని బరిలో నిలిచే అభ్యర్థులు రేపు వెలువరించే కోర్టు నిర్ణయంపై ఉత్కంఠతో ఉన్నారు.ప్రభుత్వ నిర్ణయం పట్ల కోర్టు ఇచ్చే ఆదేశం సానుకూలంగా వచ్చినట్లయితే అనుకున్న దాని ప్రకారం ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగుతుంది.లేని యెడల మళ్ళీ స్థానిక ఎన్నికలకు బ్రేక్ పడితే ఉత్కంఠతో ఉన్న అభ్యర్థులు నిరాశతో ఉండే పరిస్థితి నెలకొంటుంది.ఇప్పటికే ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బరిలో నిలిచే ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ అభ్యర్థులు తమ తమ పనిలో నిమగ్నమై ఉన్నారు.వారి ప్రక్రియకు ఎలాంటి అవరోధాలు కలగడం హైకోర్టు నిర్ణయంపై ఆధారపడి ఉంది.ఇప్పటికే స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిన సమయం ముగిసి సంవత్సరం పై పడింది.దాంతో పాటు కేంద్ర ప్రభుత్వం సైతం గ్రామ పంచాయతీకి రావాల్సిన నిధులను సైతం ఆపి వేసింది.ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న బీసీలకు కల్పించే రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ ఆమోదం లేకపోవడం,దాంతో పాటు 50 శాతానికి రిజర్వేషన్లు పెరుగొద్దని గతంలో కోర్టు ఇచ్చిన నిర్ణయంతో స్థానిక ఎన్నికల నిర్వహణకు చిక్కుముడి పడినట్లయింది.ఐతే రేపు తీసుకునే హై కోర్టు నిర్ణయంపైనే అంతా ఆధారపడి ఉంది.ప్రభుత్వ నిర్ణయానికి హై కోర్టు ప్రతికూల నిర్ణయం ఆదేశిస్తే ప్రభుత్వం సైతం ఎలా స్పందిస్తుందోనని అందరూ సందిగ్ధంలో ఉన్నారు.

# రోడ్ల మరమ్మతు చేపట్టాలి



**ప్రజాపక్షం/ రామకృష్ణాపూర్ :**క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రహదారులు, అంతర్గత వీధుల్లో ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి మరమ్మతు పనులు చేపట్టాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం (టిబివిఎస్ఎస్) అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి స్వరాజ్యం, సప్పిడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం సిడిపిఓ శ్రీలత

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణం సుభాష్ నగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సిడిపిఓ శ్రీలత తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా సిడిపిఓ,మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని కుటుంబంలో ప్రతి ఒక్కరిని జాగ్రత్తగా చూసుకునేది ఆడవారే అని అలాంటి మహిళలు గర్భిణీలు,బాలింతలు గా ఉన్నప్పుడు మంచి సంతులిత పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని,అంగన్వాడీ సెంటర్లో గర్భం దాల్చిన మొదటి నెల రోజు నుండి తమ పేరు వివరాలు నమోదు చేసుకొని,ఆశ వర్కర్ ద్వారా హాస్పిటల్‌లో చూయించుకోవాలని అన్నారు.అదే విధంగా అంగన్వాడీ కి వచ్చే పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అంగన్వాడీ టీచర్,ఆయాలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరోజ,మమత బాలింతలు,గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సాధించిన అశృతకు సన్మానం



**ప్రజాపక్షం / జన్నారం :**మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన పులిశెట్టి నాగేష్, భాగ్యలక్ష్మి దంపతుల కూతురు అశృత నీట్ ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ గల్ఫ్ దేశాలలో పనిచేసే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్య అందించి ప్రయోజకులు కావాలని ఆశిస్తుంటారని, అలాంటి వారికి అశృత మార్గదర్శిగా నిలిచిందని కొనియాడారు. యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని, అశృత గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సేపూరి గోపాల్, ఉప్పు రాజారెడ్డి, శివనూరి శ్రీనివాస్, ఉప్పు భూమారెడ్డి, కందుల సత్తయ్య, బర్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీల పంపిణీ



**ప్రజాపక్షం/జన్నారం :**మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు పూర్ణ చంద్రరావు ఫౌండేషన్ (పిసిఆర్) ఆధ్వర్యంలో కుర్చీలు పంపిణీ చేశారు. విద్యార్థుల సౌకర్యం కోసం 20 కుర్చీలు అందజేసినట్లు పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు సౌకర్యవంతంగా కూర్చుని చదువుకోవాలనే ఉద్దేశంతో ఈ కుర్చీలను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, వనిత, పాఠశాల హెచ్‌ఎం సుధాకర్ నాయక్, లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, చింతల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమన్‌పల్లి పాఠశాల (ఎంజె బిసి గర్ల్స్ స్కూల్)ను ధర్పల్లికి మార్చండి

విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**మన్‌పల్లి పాఠశాల (ఎంజెబిసి గురుకుల గర్ల్స్ స్కూల్)ను ధర్పల్లికి మార్చండని విద్యార్థుల తల్లిదండ్రులు సురేష్, కృష్ణ, రజిత జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్, కృష్ణ, రజితలు మాట్లాడుతూ గత మూడు నాలుగు నెలలుగా ప్రిన్సిపాల్ ధర్పల్లికి షిఫ్ట్ చేస్తున్నామని చెప్పామన్నారు. మరోకసారి ప్రజావాణిలో విన్నవించటంతో దసరా సెలవులలో షిఫ్ట్ చేస్తున్నామని ఓ ప్రధాన పత్రిక ద్వారా తెలిపారన్నారు. సెలవులు పూర్తయిన షిఫ్ట్ చేయకపోవటంతో విద్యార్థులను ఈ రోజు వరకు హాస్టల్‌కు పంపించలేదని, విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. భీమన్‌పల్లిలో ఉండటంతో ఇబ్బంది జరుగుతుందని ఈ విషయాన్ని గమనించి తక్షణమే విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

# నిర్మల్ పాఠశాలల అభివృద్ధి అధికారికి ట్రస్మా సన్మానం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా నూతన పాఠశాలల అభివృద్ధి అధికారి(డిఎస్‌డిఓ) దయానంద్ ని నిర్మల్ జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మా) అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దయానంద్ కి శ్రీనివాస్ గౌడ్ పూలగుచ్ఛం అందించి ,శాలువతో ఘనంగా సత్కరించారు.

**ఉత్తమ పాఠశాల పథకం నిధులపై చర్చ..**

అనంతరం,ట్రస్మా అధ్యక్షుడు అభివృద్ధి అధికారి దయానంద్ తో ఉత్తమ పాఠశాల పథకం కింద పాఠశాలలకు రావాల్సిన బకాయి నిధులు గురించి,ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న ఇతర సాధక బాధకాలను గురించి వివరించారు.ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా వారు అధికారిని కోరారు.ఈ కార్యక్రమంలో విజయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ నాగభూషణ్,రవి ఉన్నత పాఠశాల ఇంచార్జ్ లెలినా,కార్యాలయ సహాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలను సిర్పూర్ (టి) మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోనేరు అభిమానులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోనేరు కోనప్ప ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖిజార్ హుసేన్,భ్రమన్నాసంతోష్,మాజీ ఎంపిటిసి దుర్గం విక్రమ్, మాజీ వార్డు స భ్యులు ఇఫ్ఫాత్ హుసేన్తో పాటు సీనియర్ నా యకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

# అలుగు పారుతున్న ముసలమ్మ చెరువు

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లాలో గల చెరువులలో అతి పెద్ద చెరువు అయిన మోర్తాడ్ మండల కేంద్రంలో గల ముసలమ్మ చెరువు ఆదివారం, సోమవారం రాత్రిలలో కురిసిన వర్షాలకు ముసలమ్మ చెరువులోకి నీటి ప్రవాహం ఎక్కువగా వచ్చి మంగళవారం చెరువు అలుగు పారడంతో స్థానిక గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముసలమ్మ చెరువు అలుగు పారినట్లయితే వర్షాకాలం, యాసంగి వరి పంటలకు పుష్కలంగా నీరు లభిస్తుందని స్థానిక ప్రజలు తెలిపారు. ముసలమ్మ చెరువు అలుగు పారడంతో మోర్తాడ్తో సహా చుట్టు పక్కల గ్రామాలలో బారుబావులలో నీటి నిల్వలు ఎక్కువగా ఉంటాయని, దీంతో రైతులు పండించే పసుపు, మొక్కజొన్న, వివిధ రకాల కూరగాయాల పంటలకు నీటి కొరత ఉండదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్తమ వైద్యులు డా.వేణుగోపాలకృష్ణకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:**ప్రముఖ వైద్యులు డా.వేణుగోపాలకృష్ణ తమ ఉన్నత సేవల ద్వారా ఇప్పటికే ఎన్నో జాతీయ,రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులను పొందారు.ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఎండీ వైద్యుని అవార్డును సాధించారు.అంతేకాకుండా,కోర్టు వ్యవహారాల్లో కూడా ఆయన అందించిన మంచి సేవలకుగాను అందరి మన్ననలు పొందారు.ఈ సందర్భంగా,డా.వేణుగోపాలకృష్ణను నిర్మల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ అభినందన కార్యక్రమంలో అడ్వకేట్ రామణాగౌడ్ తో పాటు మహేందర్,గంగాధర్,అమ్జాద్ అమీర్, సోహెల్ షేక్,నరేందర్,రమణారావు పాల్గొన్నారు.అలాగే,పోలీస్ సిబ్బంది తరపున ముత్యం,వినోద్,భాస్కర్‌కూడా పాల్గొని డా.వేణుగోపాలకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

# చదువుతో పాటు కళల్లోనూ రాణించాలి



**ప్రజాపక్షం / జన్నారం :**విద్యార్థులు చదువులతో పాటు డ్యాన్స్, క్రీడలు వంటి ఇతర రంగాల్లో కూడా రాణించాలని బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్ ఫంక్షన్ హాలులో మంగళవారం ఆయన ఈ టివి ప్లస్ తెలుగు ఛానెల్‌లో ప్రసారమయ్యే డి20 డ్యాన్స్ ప్రోగ్రాంకు ఎంపికై ప్రదర్శన ఇచ్చిన నటరాజ కళాక్షేత్రానికి చెందిన గాజుల సహస్ర గౌడ్, యశోద వర్షిణి, యశోద మోక్షిత్‌లను ఈ సందర్భంగా సన్మానించారు. జన్నారానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టెలివిజన్‌లో పాల్గొనడం గొప్ప విషయమని ప్రశంసించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్‌ను, పిల్లలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు గుర్రం రాజారాం రెడ్డి, సులువ జనార్దన్, మాజీ జడ్‌పిటిసి ఎర్ర చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మున్వర్ అలీఖాన్, సిటిమల భారత్ తదితరులు పాల్గొన్నారు.

# వృథా నీటి నివారణపై అవగాహన



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం వేంపల్లి గ్రామంలో వృథా నీటి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతి ఇంటిని సందర్శించి, అక్కడ నిల్వ ఉన్న వృథా నీటిని తొలగించడంతో పాటు, పరిశుభ్రత పాటించాల్సిన ఆవశ్యకతపై గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తూడూరు దత్తాత్రేయ మాట్లాడుతూ వృథా నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, మశకాలు వృద్ధి చెంది, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల నీటి నిల్వ నివారణతోపాటు పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రజలకు ప్రత్యక్ష ఉదాహరణలతో వివరాలు తెలియజేయడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో 25 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# అధునాతన మందుల తయారీకి మానవ శరీరమే మూలం



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**అధునాతన మందుల తయారీకి, వైద్య విజ్ఞాన అభివృద్ధికి మానవ పార్థివ దేహం ఎంతో ఉపయోగపడుతుందని మరణానంతరం మృతదేహాన్ని కాల్చడమో, పాతి పెట్టడము కంటే వైద్య కళాశాలకు దానం చేస్తే విద్యనభ్యసించే విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందని, నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం అధ్యక్షులు ఈశ్వర్ లింగ అన్నారు. మంగళవారం పెన్షనర్స్ భవన్‌లో జరిగిన డెడ్ బాడీ, అవయవ దాన అవగాహన సదస్సును మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కె. రామ్మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో 10 లక్షల 50 వేల మంది అందులు ఉన్నారని, ప్రతి సంవత్సరం మనదేశంలో కోటి మంది మరణిస్తే కేవలం 27 వేల మంది మాత్రమే నేత్ర దానం చేస్తున్నారని అన్నారు. నేత్రదానం చేసిన కోట్లాది మందికి చూపు తెప్పించే అవకాశం ఉందన్నారు. వివిధ రకాల వ్యాదులు ఉండి, వంద సంవత్సరాల వయసు వారు కూడా నేత్రదానం చేయవచ్చన్నారు. చనిపోయిన వారిపైనే వైద్య విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటున్నారని ఒక్కొక్క డెడ్ బాడి ఒక ప్రొఫెసర్‌తో సమానమన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు, మల్లారెడ్డి, శిరప హనుమాండ్లు, నర్సింలు, బాడీ డొనేషన్ ఇచ్చిన పెద్ది వెంకట్రాములు, సంధ్య, అవయవ దానం చేసిన అంది సాయిలు, అనురాధ, సుధాకర్, నాగేశ్వర్‌రావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వాలి

### టీజీ,ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి




**ప్రజాపక్షం/నిర్మల్ :**ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వాలని టీజీ.ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీజీ.ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులతో,ఆ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో విద్యుత్ వినియోగం పై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో కొత్త విద్యుత్ ఉపకేంద్రాలు,విద్యుత్ లైన్లు అవసరముంటే వెంటనే తమకు ప్రతిపాదనలు పంపాలన్నారు.అటవీ ప్రాంతాల్లో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణం,విద్యుత్ స్థంబాల స్థాపన,తదితర నిర్మాణాల విషయంలో అటవీ అనుమతులు వీలైనంత త్వరగా పొందాలన్నారు.అటవీ అధికారులతో సమన్వయ పరుచుకోవాలని సూచించారు.నిర్మాణాలకు సంబంధించి వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలన్నారు.నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని,రైతాంగానికి,గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాలకలు సిద్ధం చేసుకోవాలన్నారు.పంట కోతలు పూర్తవ్వగానే అవసరమైన చోట పంట పొలాల్లో నూతన విద్యుత్ లైన్లు,మరమత్తులు చేపట్టాలన్నారు.ప్రజలకు,రైతాంగానికి అనవసర కోతలు లేకుండా,నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు.విద్యుత్ మరమ్మత్తులు,విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించాలని తెలిపారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



**ప్రజాపక్షం / మందమర్రి :**స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని జడ్‌పిటిసి, ఎంపిటిసి స్థానాల్లో ఏనుగు జెండా ఎగరేయడానికి కృషి చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. మందమర్రి పట్టణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి వాదానికి నిలువెత్తు రూపం బిఎస్‌పి అని, పార్టీ అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. కాన్సిరాం ఆశయాల సాకారమే తమ లక్ష్యమని, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షుడు షేక్ రహీమ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/మందమర్రి :**ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి ఏడాది ఆశ్వయుజ పౌర్ణమి రోజున జరుపుకునే వాల్మీకి జయంతి భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రామాయణం వంటి మహాకావ్యాన్ని రచించి సాహిత్య జగత్తుకు వెలుగునిచ్చిన మహర్షి వాల్మీకి సంస్కృత సాహిత్యంలో ఆదికవిగా అజరామరుడై నిలిచారని పేర్కొన్నారు. రత్నాకర్ అనే దొంగ నుంచి మహర్షిగా మారిన వాల్మీకి జీవితం ప్రతి మనిషికి ఆదర్శమని, ఆయన చూపిన సన్మార్గం ఆచరిస్తేనే సమాజం సనాతన విలువలతో నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఎఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓ ఎఐ అధ్యక్షులు రమేష్, ఇన్‌చార్జి పర్సనల్ మేనేజర్ ఎండి. ఆసిఫ్, సీనియర్ పిఓ. సత్యనారాయణతో పాటు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కృషి

### ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు



**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :**సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం పాటుపడుతున్న కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వారి సంక్షేమం కోసం ఐఎన్‌టియుసి యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు. మంగళవారం యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఏరియాలోని ఆర్‌కె న్యూటెక్ గనిలో పిట్ కార్యదర్శి మ్యాదరి మహేందర్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024, 25 సంవత్సరానికి సంబంధించిన సింగరేణి అర్జిత లాభాల (పిఎల్ఆర్) బోనస్ కోసం యూనియన్ నాయకత్వం ఎంతగానో కృషి చేసిందని పేర్కొన్నారు. ఐఎన్‌టియుసి పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది పెద్ద ఎత్తున ఐఎన్‌టియుసి యూనియన్‌లో స్వచ్ఛందంగా సభ్యులుగా చేరారని, వారికి సభ్యత్వ రసీదులను అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిగ స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, ల్యాగల శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శులు తిరుపతి, సందీప్, సురేష్, అజయ్, రాజు, ఆలీ, రవి, కిషన్, కమలాకర్, కిరణ్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలకేంద్రం శివారులో నుండి అర్ధరాత్రి వేళ అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణబూ కొనసాగుతుందని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ పేర్కొన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండానే ఇష్టారీతిన ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తున్నారన్న విషయం తెలుసుకుని ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఒడ్డేపల్లిలో పోలీసు కళాజాత




**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని ఒడ్డేపల్లి గ్రామంలో కామారెడ్డి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కళాజాత బృందం ప్రదర్శన ఇచ్చారు. ఇందులో భాగంగా గ్రామస్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మోసాలను తెలియజేయడమే కాకుండా గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌ని నమ్మి మీ బ్యాంకు ఖాతా, ఏటీఎం నెంబర్, పిన్ నెంబర్ తదితర వివరాలు ఏవీ చెప్పరాదని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పేకాట కేంద్రాలు నిర్వహించడం వలన పేకాట అన్యోన్యమైన కుటుంబాల్లో చిచ్చు రేపుతుందని తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలి

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్..



**ప్రజాపక్షం/బైంసా:** నిరంతరం ప్రజల్లో ఉండే వ్య క్తులు,పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించి,అందరి అభిప్రాయం మేరకే బిజెపి పార్టీ అభ్యర్థులను ఖరారు చే స్తామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నా రు.మంగళవారం బైంసా పట్టణం లోని ఎస్.ఎ స్.జిన్నింగ్ ఫ్యాక్టరీలో బాసర,లోకేశ్వరం,ము ధోల్,తానూర్ మండలాల బిజెపి నాయకులతో వేరు వేరుగా సమావేశాలు ఏర్పాటు చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.కలిసి కట్టుగా ఉండి అన్ని చోట్ల బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు.కష్ట పడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ తప్పకు ండా గుర్తింపు ఇస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని జెడ్పిటిసీలు,ఎంపిపి స్థానాలను కైవస ం చేసుకునే దిశగా ము ందుకు సాగాలన్నారు.ప్రతి మం డలాని కి జెడ్పిటి సీ, అభ్యర్థులు ముగ్గురు చొప్పున ఖరారు చేసి పంపించడం జరుగుతుందని,ఎంపిటిసీ అభ్యర్థుల ఎంపిక తీరుదే విధంగా ఉంటుం దన్నా రు.సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకుటికె ట్లు ఖరా రుచే స్తామన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసుల ఆరాధ్యుడు మన్యం వీరుడు కొమురం భీం: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మాన్యం వీరుడు కొమరం భీమ్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని,ఆయనని స్పూర్తిగా తీసుకొని,గిరిజనులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మా బొజ్జు పటేల్ తెలిపారు.కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా జోడెఘాట్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మ ణకుమార్,మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ హక్కుల కోసం నిజాం సర్కార్ తో పోరాడి వాటిని సాధించిన పోరాట యోధుడు కొమరం భీమ్ అని,తన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకం అని కొనియాడారు.ఆ మహనీయుని వర్ధంతి కార్యక్రమం రాష్ట్ర పండుగ గా గుర్తిస్తూ అధికార ఉత్తర్వులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్య అభినందనీయం అది వారి సేవలకు ఇచ్చిన నిజమైన గుర్తింపు అని చెప్పారు.వారు రగిలించిన విప్లవ స్ఫూర్తి ఒక్క గిరిజన జాతి కే పరిమితం కాలేదు అని సమాజంలో అన్ని వర్గాల్లో చైతన్యం కలిగించాయని తెలిపారు.కొమరం భీమ్ సేవలను స్మరించుకుంటూ వారికి నివాళి అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,గిరిజన నాయకులు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవ్వరికీ డబ్బులు ఇవ్వొద్దు

మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్:** వ్యవసాయ మార్కెట్ కమిటీలో పని చేస్తున్న హమాలీ, గుమాస్తా, దడువాయి, చాట కార్మికులు ఇందిరమ్మ ఇళ్లు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎవ్వరికి డబ్బులు ఇవ్వద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళారులకు డబ్బులు ఇచ్చినట్లు నిరూపితమైతే వారి ఇళ్లను రద్దు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఇళ్లు లేని కార్మికులకు ఇళ్లు ఇవ్వాలని ఒప్పించామని, అందులో భాగంగా ఆయా యూనియన్ల అధ్యక్ష, కార్యదర్శుల ద్వారా దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. కార్మికులకు ఇళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మార్కెట్ కమిటీ పాలకవర్గం పని చేస్తుందని దళారులకు డబ్బులిచ్చి మోసపోవద్దని సూచించారు. ఇళ్ల మంజూరి అయిన తర్వాత అధికారుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయిస్తామన్నారు. కార్మికులు ఈ విషయంను గమనించి మార్కెట్ కమిటీకి సహకరించాలని ముప్ప గంగారెడ్డి కోరారు.

## సిఎం రేవంత్‌తో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు భేటీ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జుక్కల్ నియోజకవర్గంలోని పరిస్థితుల గురించి ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించారు. నిరంతరం తాను ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సాదక బాధకాలు తెలుసుకుని వారికి వెన్నుదన్నుగా ఉంటున్నామన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తంచేశారు. వరదల సమయంలో రాత్రింభవళ్ళు తేడా లేకుండా శ్రమించి ప్రజలకు అన్ని విధాలా ఆదుకున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేను అభినందిస్తూ జుక్కల్ నియోజకవర్గ అభ్యున్నతికి తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు.

## అన్నను కాపాడబోయి తమ్ముడు మృతి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో విషాద ఘటన చోటు చేసుకుంది.నాయుడు వాడకు చెందిన ఇద్దరు అమ్మదమ్ములు పట్టణంలోని బంగాళ్‌పేట్ వినాయక్ సాగర్ చెరువులో పడి మృతిచెందారు .స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.నాయుడు వాడలో నివాసం ఉంటున్న మాన్పురి నరేష్ ఆత్మహత్య చేసుకునేందుకు యత్నిస్తూ చెరువులో దూకాడు.అది గమనించిన అతని తమ్ముడు నవీన్,అన్నను కాపాడేందుకు వెంటనే చెరువులోకి దూకాడు.అయితే,రక్షించే ప్రయత్నంలో దురదృష్టవశాత్తు ఇద్దరూ చెరువులో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న అనంతరం,జాలర్లు వారి మృతదేహాలను బయటకు తీశారు.కుటుంబంలో జరిగిన చిన్న గొడవలే ఈ మృతులకు దారి తీసి ఉండవచ్చునని ఎస్ఐ సంజీవ్ తెలిపారు.పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్మల్ కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సాప్ అకౌంట్..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాటాస్ప్ అకౌంట్ సృష్టించినట్లు జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది.కలెక్టర్ ఫోటో,పేరుతో రూపొందించిన ఆ అకౌంట్ నుండి వివిధ అధికారులకు,వ్యక్తులకు సందేశాలు పంపుతున్నట్లు గుర్తించారని తెలిపారు.ఈ అకౌంట్ పూర్తిగా నకిలీదని,కలెక్టర్ నుంచి ఎలాంటి సందేశాలు పంపలేదని అధికారులు తెలిపారు.సంబంధిత విషయాన్ని సైబర్ క్రైమ్ అధికారులకు తెలియజేసి విచారణ ప్రారంభించినట్లు వెల్లడించారు.అధికారులు,మీడియా ప్రతినిధులు,ప్రజలు ఇలాంటి నకిలీ అకౌంట్‌ల నుంచి వచ్చే సందేశాలకు స్పందించకూడదని,వాటిని షేర్ చేయకూడదని సూచించారు.అధికారిక సమాచారాన్ని మాత్రమే ధృవీకరించిన ప్రభుత్వ మార్గాల ద్వారా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతో తప్పుడు సమాచారాన్ని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా కొమురం భీం వర్ధంతి







**ప్రజాపక్షం / తాండూర్ :** మండలంలోని ఐబి కేంద్రంలో మంగళవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో కొమురం భీం 85వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంచిర్యాల జిల్లా తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ మండిగ రవీందర్ మాట్లాడుతూ కొమురం భీం స్ఫూర్తిదాయకమైన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొమురం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు సమ్మయ్య, గొలిసేటి బాపు, గడ్డం మణి కుమార్, పసువుల మహేందర్, రాజయ్య, ఎలుగటి పోచయ్య, మండిగ చిన్నయ్య, సంతోష్‌లతో పాటు కొలవార్ సంఘం యువత, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మంచిర్యాల :** కొమురం భీం 85వ వర్ధంతిని మంగళవారం మంచిర్యాల పట్టణంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నాయకులు కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఎంఇఒ శ్రీరామోజు కొండయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో ఆదివాసులపై జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, వారికి భూమిపై హక్కులు కల్పించే లక్ష్యంతో కొమురం భీం జల్ జంగల్ జమీన్ నినాదంతో పోరాడారని గుర్తుచేశారు. ఆదివాసీలకు అడవిపై హక్కు ఉంటుందని, ప్రకృతితో సహజీవనం చేస్తూ అడవిని కాపాడుకుంటూ, నిజాం దళాలతో పోరాడి ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందారని తెలిపారు. నేటికీ ఆదివాసుల అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా వారి బతుకులు మారలేదని, భూమి, బుక్తి, విముక్తి సమస్యలు, అటవీ హక్కుల చట్టాలు వంటివి పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆదివాసి, గిరిజన సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, ప్రజా సంఘాల నాయకులు కనుకుంట్ల మల్లన్న, మాడిశెట్టి సత్యనారాయణ, మొగిలి లక్ష్మ ణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్ (టి):** ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన, గిరిజనుల ఆరాధ్యదైవం కొమురం భీం వర్ధంతి సందర్భంగా సిర్పూర్ (టి)లో మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన ఆ వీరనరుడిని స్థానిక ఆదివాసీ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భీం విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించారు. జల, జంగల్, జమీన్ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన భీం గారి ఆత్మస్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆదివాసీ సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఎల్లవేళలా ఆదర్శంగా తీసుకోవాలి




**ప్రజాపక్షం/జమ్మికుంట:** ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భారతదేశమని, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా లక్ష్యాలను సాధించగలుగుతామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి గొప్ప రచయిత అన్నారు. ఒకప్పుడు దొంగ నుంచి రచయితగా మారిన గొప్పవాడు అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, జేఏవో రాజశేఖర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, సదానందం, వార్డు ఆఫీసర్లు, తదితరులున్నారు.



**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్‌లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేల సత్పతితో పాటు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదర్శమైన రామాయణం రచించిన వాల్మీకి సత్యం, ధర్మం, న్యాయం, సేవా వంటి విలువలను సమాజానికి చాటి చెప్పారని అన్నారు. సంస్కృత సాహిత్యంలో ఆయన సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, డిఆర్‌వో బి. వెంకటేశ్వర్లు, బీసి సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్,ఏవో సుధాకర్, అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

**మల్లాపూర్ :** మండల కేంద్రంలోని దుర్గాదేవి ఆలయంలో



ఆదికవి రామాయణ గ్రంథ కర్త వాల్మీకి మహర్షి జయంతి



వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బోయహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంచుల నరసయ్య మాట్లాడుతూ దశబ్దాల పోరాటం తర్వాత అప్పటి ప్రభుత్వం డాక్టర్ చెల్లప్పా నేతృత్వంలోని కమిటీని నియమించిందని, ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వాల్మీకి బోయల స్థితిగతులను అధ్యయనం చేసి ఎస్టీ జాబితాలో చేర్చాలని నివేదిక ఇచ్చినప్పటికీ ప్రభుత్వ తీర్మానం నేటి వరకు కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని కేంద్ర ప్రభుత్వం సహకారంతో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు.పెనుకుల మల్లేష్, చంద్రయ్య ,ప్రవీణ్ ,మనోహర్ ,వాల్మీకి బోయ మహిళలు తదితరులున్నారు.

**ముత్తారం :** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ముత్తారం మండలంలోని ఓడేడు బస్టాండ్ ఆవరణంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వాల్మీకి బోయ




కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు తో పాటు మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ హాజరై వాల్మీకి బోయ కులస్తులతో కలిసి వాల్మీకి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళి అర్పించారు.వాల్మీకి బోయ గ్రామ అధ్యక్షులు ముక్కుల సారయ్య, ఉపాధ్యక్షులు మీనుగు మల్లయ్య,బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్,వాల్మీకి బోయ సంఘం నాయకులు నేను రమేష్,ముస్కె సదానందం,కెంగేర్ల లక్ష్మణ్,స్వామి, శంకర్, రవి,సురేష్, గుజ్జుల రాజ్ కుమార్, కెంగర్ల లచ్చయ్య, చంద్రయ్య, టప్ప సదానందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**రామగిరి :** కృషి ఉంటే మహర్షులవుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం అని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, బి.రాజేంద్రకుమార్, బి.సుదర్శనం, పి.రాజారెడ్డి, సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు.మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడీబడి ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి,కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** రాష్ట్ర వాల్మీకి ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో చిగుమామిడి మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర వాల్మీకి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ పెనుకుల తిరుపతి మాట్లాడుతూ బోయలను ఎస్టీల జాబితాలో కలుపుతామన్న నాయకులు మాట తప్పారని దుయ్యబా



ట్టారు. గెలిచిన తర్వాత బోయలను మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గొప్ప రామాయణ రచయిత వాల్మీకి వారసులుగా చెప్పుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సురేష్, పెనుకుల సంపత్, చిట్యాల దుర్గయ్య, వెంకటయ్య, శ్రీకాంత్, అజయ్, వినయ్, శివ, సురేష్, రాజయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## దళితులంటే అందరికీ చులకనే..

**ప్రజాపక్షం/ధర్మపురి :** భారత దేశ రాజ్యాంగ కర్త బాబా సాహెబ్ అంబేద్కర్ కాలం నుండి ఇప్పటివరకు సమాజంలో దళితుల పట్ల చులకన, వివక్ష కొనసాగుతోందని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ విచారం వ్యక్తం చేశారు. సమాజంలో కులవివక్ష రూపుమాపేందుకు ఆర్థిక,సామాజిక సమానత్వం అవసరం ఎంతైనా ఉందన్నారు. బహుజన వాదం పేరుతో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలు ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేస్తున్న విషయాన్ని ఈశ్వర్ గుర్తుచేశారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి,ఇటు రాష్ట్రంలో దళిత మంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు జాతికి జరిగిన అవమానాలు గా భావిస్తున్నట్లు ఈశ్వర్ తెలిపారు.ఇలాంటి వాఖ్యాలు,దాడులపై బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

### వ్యాఖ్యలు ఖండించిన నాయకులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా సహచర మంత్రి అని చూడకుండా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక సందర్భంగా ,సహచర మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్,చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,చిర్ర గంగాధర్ ,పురం శెట్టి వెంకటేశం ,ఓరగంటి తిరుపతి ,కొండ వెంకటేష్ గౌడ్ ,లింగయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లను అడ్డుకోవద్దు

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించడాన్ని అగ్రకులస్తులు హైకోర్టులో అడ్డుకోవడం సరికాదని మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ అన్నారు. హైకోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లను హైకోర్టులో అడ్డుకోవడాన్ని నిరసస్తూ చిగురుమామిడి మండల కేద్రంలో బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రవీందర్‌మాట్లాడుతూస్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నప్పటికీ బడుగు బలహీన వర్గాలైన వెనుకబడిన కులాలు అభివృద్ధి చెందలేదన్నారు. జనాభా దామాషా పద్దతిలో రాష్ట్రంలో 56 శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అగ్రకులాలకు ఉన్న అభ్యంతరం ఏమిటో తెలుపాలన్నారు. అగ్రకులాలు జనాభా కంటే ఎక్కు వ ఇడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ అనుభవిస్తున్నారన్నారు. బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్,జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి, మండలసోషల్‌మీడియా ఇంచార్జి గుజ్జుల రాజు,మండల యూత్ అధ్యక్షుడు గుడిసెమల్లి ఖార్జున్, ప్రధాన కార్యదర్శి గంగుల లింగయ్య, గ్రామశాఖలఅధ్యక్షులు సిరవేణి సంపత్, పెసరి శ్రీనివాస్,కందుకూరిశ్రీనివాస్ ఉన్నారు.

## ధర్మపీఠంపై దాడి హేయమైన చర్య

**ప్రజాపక్షం/జమ్మికుంట:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి(సిజెఐ) బిఆర్ గవాయ్‌పైనే ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్‌యాదవ్‌అధ్యక్షతనసైదాబాద్ గ్రామంలో జరిగింది. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ బరితెగించిన మతోన్మాది రాకేష్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేసి. దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అన్నారు. సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి శీలం అశోక్, కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కుమార్ తదితరులున్నారు.

## ప్రభుత్వ బడులలో టెక్నాలజీతో మారుతున్న తరగతి గది




**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ జిల్లాలో పిఎంశ్రీ పథకం కింద కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆగ్మెంటెడ్ రియాలిటీ(ఏఆర్), వర్చువల్ రియాలిటీ(విఆర్) టెక్నాలజీ సైన్స్ ల్యాబ్‌లను మంజూరు చేయగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం మొండయ్య ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలల్లో అభ్యసన అనుభవాన్ని తిరుగులేని స్థాయిలో మార్చేస్తూ ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ టెక్నాలజీలు ప్రధానమైన పాత్రను పోషిస్తున్నాయన్నారు. ఈ టెక్నాలజీలు విద్యార్థులకు అంశాలను త్రీడీగా చూపిస్తూ వారిలో లోతైన అవగాహనను, కల్పిత ప్రపంచాల అన్వేషణను ప్రోత్సహిస్తున్నాయన్నారు. ముఖ్యంగా బయాలజీ, చరిత్ర, బౌతిక శాస్త్రాల్లో నూతన ప్రయోగాలు, ల్యాబ్ అనుకరణలు, వర్చువల్ టూల్స్ ద్వారా విద్యార్థులు సురక్షితంగా అభ్యసించడమే కాక, జ్ఞాన సాధనలో మునుపటి కంటే ఎక్కువ ఆసక్తిని కనబరిచేలా చేస్తున్నాయన్నారు. 3డి ప్రొజెక్షన్‌లు ఇంటరాక్టివ్ హ్యాండ్సాన్ అనుభవాలు విద్యా ప్రపంచాన్ని మరింత ఆకర్షణీయంగా, ప్రయోజనకరంగా మారుస్తున్నాయన్నారు. ఈ టెక్నాలజీ వినియోగించడం వల్ల విద్యార్థుల అవగాహన, సమస్యల పరిష్కరించే నైపుణ్యాలు జట్టు కృషి వంటి జీవన నైపుణ్యాలు పెరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ జయపాల్ రెడ్డి, జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.